JAYABHERIDAILY.COM
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి । ఆదివారం 07-06-2026
Medchal - Malkajgiri । Sunday 07-06-2026
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
Follow: jayabherinews
సంపుటి : 03 । సంచిక : 06
పేజీలు : 8 । వెల : 5
Vol. 03 । Issue 06 । Pages : 8 । ₹: 5


విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com


## పశ్చిమాసియా యుద్ధ ప్రభావంపై పీఎం మోదీ సమీక్ష
# ఆర్థిక సలహా మండలితో కీలక భేటీ



**జయభేరి, న్యూఢిల్లీ :**

పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధ వాతావరణం, అంతర్జాతీయ మార్కెట్లలో ఒడుదొడుకుల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆర్థిక సలహా మండలితో శనివారం అత్యవసర భేటీ నిర్వహించారు. పశ్చిమాసియా (మిడిల్ ఈస్ట్) దేశాల మధ్య నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలు, యుద్ధ ముగింపుపై అనిశ్చితి ప్రపంచ దేశాలను వణికిస్తున్న వేళ.. భారత ప్రధాని నరేంద్ర మోదీ శనివారం రంగంలోకి దిగారు. ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి సభ్యులతో ప్రధాని మోదీ శనివారం ఒక ఉన్నత స్థాయి కీలక సమావేశాన్ని నిర్వహించారు. గ్లోబల్ మార్కెట్లలో నెలకొన్న సంక్షోభం భారత ఆర్థిక వ్యవస్థపై ఎలాంటి ప్రభావం చూపుతుందనే అంశంపై ఈ భేటీలో సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ భేటీలో పశ్చిమాసియా ఘర్షణల వల్ల భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా తలెత్తుతున్న పరిణామాలపై ఆర్థిక నిపుణులు తమ అంచనాలను ప్రధానికి వివరించారు. ముఖ్యంగా అంతర్జాతీయంగా చమురు ధరల పెరుగుదల, సరఫరా గొలుసు అంతరాయాలు, వాణిజ్య అనిశ్చితి వంటి బాహ్య ఒడుదొడుకులను తట్టుకునేలా భారత్‌ను ఎలా సన్నద్ధం చేయాలనే దానిపై మేధోమథనం సాగింది. సమావేశంలో చర్చకు వచ్చిన ప్రధానాంశాలు: ప్రపంచవ్యాప్తంగా మందగమనం ఉన్నప్పటికీ, భారతదేశ స్థిరమైన ఆర్థిక వృద్ధి రేటును మరింత వేగవంతం చేసే వ్యూహాలపై చర్చించారు. విదేశీ మార్కెట్ల ఒత్తిడి దేశీయ మార్కెట్లపై పడకుండా ముందస్తు రక్షణ చర్యలు చేపట్టడం. 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' (వ్యాపారాల నిర్వహణ సులభతరం), అలాగే 'ఈజ్ ఆఫ్ లివింగ్' (సాధారణ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల) లక్ష్యంగా మరిన్ని ఆర్థిక సంస్కరణలను ముందుకు తీసుకెళ్లడం. ప్రస్తుత ప్రపంచ ఆర్థిక అనిశ్చితి సమయాల్లోనూ భారతదేశం స్థిరమైన ప్రగతిని సాధించేందుకు అవసరమైన విధానపరమైన చర్యలు, ముందస్తు ప్రణాళికలపై ప్రధాని మోదీ ఈ సమావేశంలో అధికారులకు, ఆర్థిక నిపుణులకు దిశానిర్దేశం చేశారు.




# రైతును.. రాజును చేయడమే లక్ష్యం

**జయభేరి, హైదరాబాద్ :**

హైదరాబాద్ ఓఆర్ఆర్ లోపలి ప్రాంతంలో 1.34 కోట్ల జనాభాతో వేగంగా విస్తరించిన నేపథ్యంలో ఈ ప్రాంత అవసరాలకు అనుగుణంగా అంతర్జాతీయ స్థాయిలో సమీకృత పండ్ల మార్కెట్‌ను నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్, కోహెడలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక శాసన సభ్యుడు మల్ రెడ్డి రంగా రెడ్డి , నవీన్ యాదవ్ , కసిరెడ్డి నారాయణ రెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. పండ్ల మార్కెట్‌తో పాటు సమీకృత సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల భవన సముదాయానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. "రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలకు ఏం కావాలన్నా ఇక్కడికి వస్తే అన్నీ అందుబాటులో ఉండే విధంగా 240 ఎకరాల్లో రూ. 2,300 కోట్లతో అత్యాధునిక వసతులతో మార్కెట్‌ను నిర్మిస్తున్నామని చెప్పారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం తర్వాత ఈ మార్కెట్‌కు అంతర్జాతీయ గుర్తింపు వస్తుంది" అని విశ్వాసం వ్యక్తం చేశారు. 30, 40 ఏండ్ల కిందట పండ్లు, కూరగాయల పంటల సాగుతో రంగారెడ్డి జిల్లా కళకళలాడిందని గుర్తుచేశారు. రంగారెడ్డి జిల్లా రైతులు కష్టపడి హైదరాబాద్ ప్రజలకు పండ్లు, కూరగాయలు, పాలు సరఫరా చేసేవారని, రియల్ ఎస్టేట్ విస్తరణతో వ్యవసాయం కుంటుపడిందని చెప్పారు.

# కోటిచెరువు భూమిని వెంటనే వెనక్కివ్వు




- పవన్ కల్యాణ్‌పై కవిత ఫైర్
- పవన్ చేసిన "తెలంగాణ మీ అబ్బ సొత్తా.. మీ జాగీరా?" అనే వ్యాఖ్యలపై కవిత అత్యంత ఘాటుగా స్పందించారు
- అవును, ఇది కచ్చితంగా మా జాగీరే! 1,200 మంది అమరవీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ ఇది
- నేడు 'కేటీఆర్' అంటే.. కొండల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రేవంత్ రెడ్డి అని ఆమె చెప్పుకొచ్చారు
- "నాడు, నేడు.. ఎప్పుడైనా కేటీఆర్ పాలనే నడుస్తోంది"

**జయభేరి, హైదరాబాద్, జూన్ 6 :**

తెలంగాణ రాజకీయాల్లో భూకబ్జాల వ్యవహారం ఇప్పుడు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వర్సెస్ కవితగా మారి సరికొత్త వివాదానికి తెరలేపింది. హైదరాబాద్‌లోని 'కోటిచెరువు' శిఖం భూమిని పవన్ కల్యాణ్ కబ్జా చేశారంటూ టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. జూబ్లీహిల్స్‌లోని పార్టీ ఆఫీస్‌లో

...మిగతాది 2 లో

# వాళ్లను వదిలించుకుంటా.. తేల్చి చెప్పిన చంద్రబాబు




**జయభేరి, విజయవాడ, జూన్ 6 :**

కార్యకర్తలను నాయకులుగా మలిచేందుకే శిక్షణ ఇస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేసారు. ప్రజలకు మంచి చేయాలి... నాయకులుగా ఎదగాలనే సంకల్పం తీసుకోవాలని సీఎం సూచించారు. డీఎస్సీ నిర్వహణపై చేస్తున్న దుష్ప్రచారానికి గట్టిగా ఇచ్చిన కౌంటర్లతో వైసీపీ కంగుతిందని చెప్పుకొచ్చారు. సర్వేలు చేయిస్తున్నామని... తప్పులు చేసిన వాళ్లను వదిలించుకుంటానని చంద్రబాబు తేల్చి చెప్పారు. కార్యకర్తలందరూ సీక్రెట్ అనే పుస్తకాన్ని చదవాలని సూచించిన చంద్రబాబు.. భవిష్యత్ కార్యాచరణ పై దిశా నిర్దేశం చేసారు. సీఎం చంద్రబాబు పార్టీ క్లస్టర్ ఇంఛార్జ్ లతో సమావేశం అయ్యారు. సంకల్పం తీసుకుని పని చేస్తే... ఆ సంకల్పం నెరవేరడానికి కావాల్సిన ఎకో సిస్టం ఆటోమేటిగ్గా ఏర్పడుతుందని చెప్పు కుచ్చారు. మంచి ఆలోచనలు చేసే వాళ్ల చుట్టూ మంచి వాళ్లే తోడవుతారు.... చెడు ఆలోచనలు చేసే వాళ్ల చుట్టూ గొడ్డలి బ్యాచ్ జమ అవుతుందని వ్యాఖ్యానించారు. ఇకపై పార్టీకి ఓటమి లేదు... రాదు అని ధీమాగా చెప్పిన చంద్రబాబు... ఆ స్థాయిలో జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజలతో మంచిగా ఉంటున్నాం,

## ప్రభుత్వ నిర్లక్ష్యం రైతు
# కనకయ్య ను బలి తీసింది

- కనకయ్య మరణం కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి హత్యే?
- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**జయభేరి, సిద్దిపేట :**

హరీష్‌రావు మాట్లాడుతూ పండించిన పంటను 45 రోజులు గా కొనకుండా ఆలస్యం వర్షం లో వడ్లు తడిచిన ఆవేదన చెందిన కనకయ్య. తడిచిన వడ్లు కొనాలని ప్రాధేయ పడితే 40 సంచులు కట్ చేశారను రైతులకు, బంధువులకు చెపుతు కలత చెందిన కనకయ్య నేను మళ్ళీ గెలుస్తా తొక్కుతా పండబెడతా తొండల బాష, తొత్తిరి భాష మాట్లాడుతున్నావ్ రేవంత్, రైతులకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏంటో ఒక్కటి చెప్పాలి రేవంత్ రెడ్డి. ఎరువుల సరఫరాలో విఫలం రైతు బంధు ఇవ్వడం లో ఫెయిల్, రైతులు చనిపోతే రైతు బీమా అందడం లేదు రైతులు పండించిన పంట కొనక రైతులను బలి తీసుకుంటున్నారు. రెండు నెలల నుండి కల్లాల వద్ద వడ్లు పోసుకొని ఎదురుచూస్తున్న రైతుల గోస కనపడటం లేదా రేవంత్ రెడ్డి. దుబ్బాక నియోజకవర్గం చేర్వా పూర్ లో సంచులు ఎత్తక పోవడం తో చెదలు పట్టిన దుస్థితి. మంత్రి రాజ



నర్సింహ నియోజకవర్గం లోని వెంకటాపూర్ లో ఒక్క క్వింటాలు కొనలే మరణించిన కనకయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, ఎలాంటి కోతలు లేకుండా వడ్లను తక్షణమే కొనుగోలు చేయాలని మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు.

...మిగతాది 2 లో

## పుప్పాలగూడలో 198 ఎకరాల
# ప్రభుత్వ భూమికి కంచె

- సుమారు రూ.30,000 కోట్ల విలువ చేసే ఈ భూమిలో 250 కోట్ల సంవత్సరాల నాటి అరుదైన చారిత్రక రాతి గుట్టలు కూడా ఉండటం విశేషం
- సర్వే నంబర్ 452/1లో 174 ఎకరాలు, 454/1లో 119.05 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది

**జయభేరి, హైదరాబాద్, జూన్ 6 :**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైడ్రా ఒక భారీ ఆపరేషన్‌కు శ్రీకారం చుట్టింది. దశాబ్దాలుగా వివాదాల్లో నలుగుతూ, కబ్జాదారుల కబంధ హస్తాల్లో చిక్కుకునే ప్రమాదంలో ఉన్న అత్యంత విలువైన ప్రభుత్వ భూమిని రక్షించింది. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పుప్పాలగూడఖాజాగూడ సరిహద్దుల్లో ఉన్న 198 ఎకరాల ప్రభుత్వ భూమిని శుక్రవారం హైడ్రా తన ఆధీనంలోకి తీసుకుంది. సుమారు రూ.30,000 కోట్ల విలువ చేసే ఈ భూమిలో 250 కోట్ల సంవత్సరాల నాటి అరుదైన చారిత్రక రాతి గుట్టలు కూడా ఉండటం విశేషం. ఈ ఆపరేషన్‌తో అమూల్యమైన ప్రకృతి, చారిత్రక సంపదకు హైడ్రా రక్షణ కవచం ఏర్పాటు చేసింది రాష్ట్ర ప్రభుత్వం హెచ్ఎండీఏకు కేటాయించిన ఈ భూమిలో అద్భుతమైన రాతి శిలలు, గుహలు, పచ్చని చెట్లు ఉన్నాయి.



▶▶ మొదటిపేజీ తరువాయి

## రైతును.. రాజును చేయడమే లక్ష్యం

ఈ ప్రాంత ప్రజలు ఏది కొనాలన్నా పక్క రాష్ట్రం నుంచి దిగుమతి చేసుకోవలసిన పరిస్థితులు వస్తున్నాయని అన్నారు. రైతులు వరి, మొక్కజొన్న, జొన్న, పత్తి వంటి కేవలం నాలుగైదు పంటలను మాత్రమే పండించడం వల్ల ప్రజలపై విపరీతమైన ఒత్తిడి పెరుగుతోందని చెప్పారు. కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటున్నాయని, అందుకు ప్రత్యామ్నాయంగా ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా ప్రత్యామ్నాయ పంటలను పండించాలని కోరారు. స్థానిక ప్రజల సహకారంతో ప్రభుత్వం ధైర్యంగా ఈ పండ్ల మార్కెట్‌ను ప్రారంభించింది. వచ్చే రెండేళ్లలో దీన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేస్తాం. ఈ మార్కెట్ నిర్మాణాన్ని పూర్తి చేయడానికి నిధుల కొరత లేకుండా గ్రీన్ చానెల్‌లో విడుదల చేస్తాం. వచ్చే డిసెంబర్‌లో పనులు ప్రారంభించే విధంగా శ్రమించాలి అని మంత్రులకు సూచించారు.

భారత్ ఫ్యూచర్ సిటీలో కాలుష్య కారక పరిశ్రమలు తెస్తామంటే, ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతింటాయని, అందుకే ఆ ప్రాంతంలో ఒక మహానగరాన్ని నిర్మించి ప్రపంచంలోనే గుర్తింపు పొందిన ఫార్చ్యూన్ 500 కంపెనీలను తీసుకు రావడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. "రిజిస్ట్రేషన్ శాఖ ప్రభుత్వానికి ఏటా 15 నుంచి 16 వేల కోట్ల ఆదాయం సమకూర్చుతున్నప్పటికీ ఎవరైనా రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళితే కూర్చోవడానికి కనీసం కుర్చీ కూడా ఉండదు. ఇలాంటి దుస్థితి ఉండకూడదన్న ఉద్దేశంతోనే అత్యాధునిక వసతులతో ఈ పక్కనే సమీకృత సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల భవన సముదాయానికి కూడా శంకుస్థాపన చేశాం" అని ముఖ్యమంత్రి చెప్పారు.

హైదరాబాద్ నగరంలో 39 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉంటే వాటిని 12 క్లస్టర్లుగా అత్యంత అధునాతన సదుపాయాలతో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించుకుంటున్నామని తెలిపారు. "అంతర్జాతీయ నగరమని మనకు మనం గొప్పలు చెప్పుకుంటే సరిపోదు. అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసుకున్నప్పుడే ఆ గుర్తింపు వస్తుంది. అభివృద్ధి ప్రణాళికల్లో భాగంగా భారత్ ఫ్యూచర్ సిటీ, రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్ల నిర్మాణం, మెట్రో విస్తరణ వంటి పనులను పూర్తి చేస్తాం" అని స్పష్టం చేశారు. కోహెడ పండ్ల మార్కెట్ నిర్మించి తీరుతామని స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లాలో అభివృద్ధి జరిగిందంటే రాష్ట్రంలో అభివృద్ధి జరిగినట్టేనని, రైతును రాజును చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు.

## వాళ్లను వదిలించుకుంటా..

ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తున్నాం, సంక్షేమంఅభివృద్ధి చేస్తున్నాం, ప్రజలకు స్వేచ్ఛను ఇచ్చాం, ముఖ్యంగా ఆత్మ విమర్శ చేసుకుంటున్నామని... అందుకే ఓటమి రాదని చంద్రబాబు చెప్పుకొచ్చారు. పార్టీ పదవులు మొదలుకుని టిక్కెట్ల కేటాయింపుల వరకు నిరంతరం సర్వేలు చేస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. మిత్రపక్షాలతో సమన్వయం చేసుకోవాలి ప్రజలు, కార్యకర్తల అభిప్రాయాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటున్నామని వివరించారు. రాష్ట్ర, పార్టీ శ్రేయస్సు కోసం తప్పులు చేసిన వాళ్లని, తేడాగా ఉన్నవాళ్లని వదిలించుకుంటానని.. ఎన్నికల్లో కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ఏం ప్రచారం చేశారో... అవన్నీ ప్రభుత్వం చేస్తోందన్నారు. ప్రభుత్వం చేస్తోన్న మంచిని గడప గడపకు వెళ్లి చెప్పాలి.

ఆనాడు చెప్పిన వాటిని ఈనాడు నెరవేరుస్తున్నామనే విషయాన్ని ప్రజలకు గుర్తు చేయాలని సూచించారు. యుద్ధాన్ని గెలిపించే బాధ్యత తనదని... తనతో పాటు అలుపెరగకుండా యుద్ధం చేసే బాధ్యత మీది అని స్పష్టం చేసారు. రాష్ట్రంలోని ప్రతి బూత్ లోనూ గతానికి మించి ఓట్లు రావాలని స్పష్టం చేసారు. అదే విధంగా కార్యకర్తలను ఆదుకునేందుకు పార్టీ పరంగా చేయాల్సిందంతా చేస్తాం... అన్ని రకాలుగా అండగా ఉంటాం... ప్రభుత్వం చేసే అభివృద్ధిని అందిపుచ్చుకునేలా కార్యకర్తలు ఆలోచించాలని చంద్రబాబు సూచించారు. కూటమితోనే వెళ్తున్నాం.. వెళ్తాం. దీనికి అనుగుణంగా కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో వ్యవహరించాలని నిర్దేశించారు.

## పుప్పాలగూడలో 198 ఎకరాల ప్రభుత్వ భూమికి కంచె

ఈ చారిత్రక సంపదను కాపాడాలంటూ 'సొసైటీ టు సేవ్ రాక్స్' ప్రతినిధులు దశాబ్దాలుగా న్యాయపోరాటం చేస్తున్నారు. వారి పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు, 2019లోనే ఈ రాతి గుట్టలతో పాటు ప్రభుత్వ భూమిని సంరక్షించాలని మున్సిపల్, రెవెన్యూ శాఖలను ఆదేశించింది. అయితే, హద్దులు గుర్తించి ఫెన్సింగ్ వేయడంలో జాప్యం జరగడంతో భూమి కబ్జాకు గురయ్యే ప్రమాదం ఏర్పడింది. దీంతో 'సొసైటీ టు సేవ్ రాక్స్' ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.

ఈ ఫిర్యాదుపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వెంటనే స్పందించి, క్షేత్ర స్థాయిలో పర్యటించారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి సంయుక్తంగా సర్వే నిర్వహించి, భూమిని ప్రభుత్వ ఆస్తిగా నిర్ధారించుకున్నారు. అనంతరం శుక్రవారం పటిష్టమైన ఫెన్సింగ్ ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం.. సర్వే నంబర్ 452/1లో 174 ఎకరాలు, 454/1లో 119.05 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో ఓవర్‌ల్యాప్ సమస్యల కారణంగా 63.05 ఎకరాలు ప్రైవేటు వ్యక్తులకు చెందినదిగా గుర్తించి, మిగిలిన భూమిలో దేవాలయాలకు 5 ఎకరాలు, దర్గాకు 5 ఎకరాలు కేటాయించగా, నికరంగా 200 ఎకరాల హెచ్‌ఎండీఏ భూమిని హైడ్రా కాపాడింది.

ఈ ఆపరేషన్‌పై 'సొసైటీ టు సేవ్ రాక్స్' ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. సహజ సిద్ధమైన వ్యూ పాయింట్లు, చారిత్రక గుట్టలను కాపాడి, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసినందుకు హైడ్రాను అభినందించారు. స్థానిక ప్రజలు, పర్యావరణ ప్రేమికులు సైతం ప్రభుత్వ చొరవను కొనియాడారు. ఇదే సమయంలో, ఈ గుట్టలను ఆనుకుని ఉన్న భగీరథమ్మ చెరువును కూడా హైడ్రా పునరుద్ధరిస్తోంది. ఒకవైపు ఎత్తైన కొండలు, మరోవైపు జలకళతో నిండిన చెరువుతో ఈ ప్రాంతం భవిష్యత్తులో ఒక అద్భుతమైన పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## కనకయ్య ను బలి తీసింది

కనకయ్య మృతి తీవ్రంగా కలిచి వేసిందని, కుటుంబానికి అండగ ఉంటానని హామీ ఇచ్చి ఆర్థిక సహాయం అందించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారు. నారాయణ రావు పేట మండలం కేంద్రం లో మృతి చెందిన రైతు కనకయ్య మృత దేహానికి నివాళ్లు అర్పించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు. సిద్దిపేట నియోజకవర్గం నారాయణ రావు పేట మండల కేంద్రం కు చెందిన రైతు పల్లెవేని కనకయ్య గద్దర్, గుండె పోటుతో మృతి చెందగా మృత దేహానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.

## వీఆర్వో ఆత్మహత్య

- ఆలస్యంగా వెలుగులోకి సూసైడ్ నోట్
- అనారోగ్య సమస్యలతో మృతుడు విఆర్ఓ,
- ఉన్నతాధికారులే మృతికి కారణం

జయభేరి, కర్నూలు :

నగరం పరిధిలో అర్బన్ 30వ సచివాలయం గాంధీనగర్ వీఆర్వో సూసైడ్ చేసుకొని మరణించిన సంఘటన కర్నూల్ లో చోటు చేసుకుంది. తను అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాను అని, తనకు పని ఒత్తిడి తగ్గించాలని పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేకపోవడంతో తాను మృతి చెందుతున్నట్లు అధికారుల పేర్లతో సహా సూసైడ్ నోట్లో వివరించి ఆత్మహత్య చేసుకున్నారు. తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

# వచ్చిందోచ్ విద్య కాలం..
# ఇంకోవైపు.. బాబోయ్.. వర్షాకాలం...

**తెలంగాణ రాష్ట్రంలో విద్య కాలం మొదలైంది. ఒకవైపు తల్లిదండ్రుల గురుకుల పరుగులు ఇంకోవైపు వర్షా కాలం కూడా తొలకరి చినుకులు పలకరించే సమయం కూడా ఆసన్నమవుతోంది... ఇదే విషయంపై "జయభేరి" ఎక్స్క్లూజివ్ గా అందిస్తున్న వీకెండ్ కామెంట్.... కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్..... అక్షరాస్త్రం..**

జయభేరి, హైదరాబాద్ :



2026-2027 విద్యా సంవత్సరానికి గాను పాఠశాలలు తెరుచుకుపోతున్నాయి.. తెలంగాణ రాష్ట్రంలో ఈ విద్యా సంవత్సరానికి గాను ఇప్పటికే ఎన్నో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు ఇప్పటికే విద్యార్థినీ విద్యార్థులను ప్రసన్నం చేసుకోవడానికి బాగానే కష్టపడుతున్నారు. వాస్తవానికి తెలంగాణ రాష్ట్రంలో విద్యా సంవత్సరానికి సంబంధించి ఒకవైపు ప్రభుత్వం పిల్లలకు కావలసిన మౌలిక వసతుల కల్పన వారికి అందించాల్సిన పుస్తకాలు మిగతా పనులన్నింటిని ప్రభుత్వం వేగవంతంగా జరిపిస్తుంది. ఇదంతా ఒకవైపు ఉంటే ఇంకోవైపు ప్రవేటు పాఠశాలల యజమానులు ఈ సంవత్సరానికి గాను ఎంత ఫీజు పెంచాలని ఉద్దేశంలో పడుతూ ముందు తమ పాఠశాలలో చదివితే ర్యాంకులు వస్తాయన్న నెపంతో విద్యార్థులను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు.

విద్య అందరికీ అవసరం కానీ అది వ్యాపారం అయితేనే చాలా కష్టంగా మారుతున్న నేటి సమాజంలో విద్య ఏనాడో వ్యాపార వస్తువుగా మారిపోయింది. నాణ్యమైన విద్యను మేం అందిస్తున్నాము అంటే కాదు మా పాఠశాలలో ఎక్కువ ఉత్తీర్ణత సాధించింది అంటూ మరొక ప్రైవేటు పాఠశాల యాజమాన్యం ఆయా ప్రసార మాధ్యమాల్లో ప్రకటనలు గుప్పిస్తూనే ఉంటారు... కానీ సామాన్య బీద మధ్యతరగతి కుటుంబాల్లోని పిల్లలు వారికే కష్టమంతా ఆర్థిక భారం అంతా కనిపించే అవకాశం ఉంటుంది. కొత్త బూట్లు కొత్త సాక్షులు కొత్త బ్యాగు కొత్త పుస్తకాలు కొత్త తరగతి ఇలా విద్యార్థినీ విద్యార్థుల్లో నూతన ఉత్తేజాన్ని నింపే కాలం ఒకవైపు ఉంటే వారిని కన్న తల్లిదండ్రులు ఆర్థిక భారంతో కుదేలైపోతూ ఎక్కడ అప్పు పుడుతుందా అనే ఆలోచనలతో ఆర్థిక భారంతో సతమతమవుతూ ఉంటారు... వాస్తవానికి ప్రైవేటు పాఠశాలల్లో చదివే దానికంటే ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణతలు ఎక్కువ శాతం వస్తున్న ఈ సందర్భంగా తల్లిదండ్రులు ఒక అడుగు ముందుకేసి ఆలోచించాల్సిన అవసరం ఇప్పుడు ఎంతైనా ఉంది. ప్రభుత్వ పాఠశాలలో ఎంతో నైపుణ్యం గల ఉపాధ్యాయులు అర్హత సాధించిన తర్వాతనే వారికి ఉద్యోగం వస్తుంది కాబట్టి వారి ద్వారా విద్యార్థులు నాణ్యమైన విద్యను నేర్చుకునే అవకాశం ఉంటుంది కాబట్టి కచ్చితంగా 100 కి 100% ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకునేందుకు తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రేరేపించాల్సిన అవసరం ఉంది....

ప్రైవేటు పాఠశాలల మోజులో పడి లేనిపోని అప్పులు చేసి జీవితాన్ని ఆర్థిక భారంతో చేసుకోకుండా తల్లిదండ్రులు ఆలోచించాలి. ముఖ్యంగా పదవ తరగతి పాసైన విద్యార్థులు తమ పిల్లాడిని కాలేజీలో వేయడానికి వేలకొద్దీ ఫీజులు కట్టి ప్రైవేటు కాలేజీల్లో వేయడానికి ఆసక్తి చూపిస్తుంటారు. కానీ ప్రభుత్వం కాలేజీల్లో ఫీజులు తక్కువగా ఉంటూ నాణ్యమైన విద్యను బోధిస్తున్న ప్రైవేటు యాజమాన్య పద్ధతులు సౌకర్యాలపై తల్లిదండ్రులు దృష్టి సారించి అప్పు చేసి మరీ పిల్ల లను ప్రైవేటు విద్యకే ప్రాముఖ్యతను చూపిస్తున్నారు... ఇది ముమ్మాటికి మంచిది కాదు.. విద్యను బోధించే విషయంలో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు చాలా ఓపికతో తమ పిల్లాడిలాగా చూసుకుంటూ ప్రభుత్వ నియమ నిబంధనలను పాటిస్తూ పిల్లాడికి కావలసిన చదువుతోపాటు ఆటలు పాటలు మరియు ఇతర ఇతర కార్యక్రమాలతో విద్యార్థులను ఆరోగ్యం పంతులుగా తీర్చిదిద్దే అవకాశం ప్రభుత్వ అధ్యాపకులపై ఉంటుంది..



కడారి శ్రీనివాస్
జయభేరి సీనియర్ జర్నలిస్ట్,
98489 62799
కవి రచయిత, గాయకుడు,
తెలంగాణ ఉద్యమకారుడు,
గిడుగు రామ్మూర్తి అవార్డు గ్రహీత

కాబట్టి ప్రభుత్వ అధ్యాపకులు తమ తరగతిని తమ పాఠశాలను విశాలంగా ఉంటాయి కాబట్టి పిల్లలను జాగ్రత్తగా చూసుకునే వీలు కూడా ఉంటుంది.. అదే ప్రైవేటు పాఠశాలల్లో అయితే ఇరుకిరుకు గదులు ఆటస్థలం లేకుండా ఫైర్ జాగ్రత్తలు లేకుండా ఎన్నో స్కూలు భాగ్యనగరంలో కనిపిస్తున్నాయి.. ఒకవైపు సౌకర్యాలు తక్కువగా ఉన్న కార్పొరేట్ స్కూలు అన్న నెపంతో ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం విద్యార్థుల తల్లి దండ్రుల దగ్గర నుంచి అధిక ఫీజులు వసూలు చేసి ఆయా కుటుంబాల్లో అప్పుల భారాన్ని నింపుతున్నారు..

ఒకవైపు వర్షాకాలం కాబట్టి పిల్లల ఆరోగ్యాన్ని తల్లి దండ్రులు జాగ్రత్తగా చూసుకోవాలి. పిల్లలకు తగు జాగ్రత్తలు వివరిస్తూ వారి కావలసిన వస్తువులను కూడా కొన్ని ఇవ్వడంలో తల్లిదండ్రులకు ఇప్పుడు ఓ సవాలుగా మారనుంది... అసలే భాగ్యనగరం చిన్న వర్షం పడిందంటే ఎక్కడ మ్యాన్ హోల్ ఉంటుందో ఎవ్వరికి అర్థం కాదు... సాధారణంగా ఎంతో మంది పిల్లలు పాఠశాలకు వెళ్లి వస్తున్న తరుణంలో మ్యాన్ హోల్ లో పడి ఎంతో మంది పిల్లలు తమ జీవితాలను బుగ్గిపాలు చేసుకున్నారు... ప్రాణాలు పోగొట్టుకున్నారు.. అందుకని వర్షాకాల ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకొని తల్లిదండ్రులు చిన్న పిల్లలను తగు జాగ్రత్తలు తీసుకుంటూ తామే వెళ్లి తమ పిల్లలను తీసుకోవడానికి సమయాన్ని కేటాయించాలి. పొద్దున్నే తీసుకుపోవడానికి ఆటో వాడు ఉన్నాడు కదా మళ్లీ సాయంత్రం ఆటో వాడే తీసుకొస్తాడు కదా అని ఆలోచనతో తల్లిదండ్రులు ఉండకూడదు... ఒకవేళ తల్లి తండ్రి ఉద్యోగస్తులయితే వారికి సంబంధించిన మనుషులను ఏర్పాటు చేసుకొని పిల్లలను తామే తీసుకొచ్చే విధంగా ప్రణాళికలు రచించుకోవాలి...

ఒకవైపు వానాకాలం ఇంకోవైపు పాఠశాలలు తెరవడంతో ఎక్కడ చూసినా భాగ్యనగరంలో ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయి..

కాబట్టి పాఠశాలకు కాలేజీలకు వెళుతున్న విద్యార్థిని విద్యార్థులు సమయానికంటే పది నిమిషాలు ముందుగా బయలుదేరి గమ్య స్థలానికి చేరుకుంటే చాలా మంచిది.. అంతేకానీ సమయాన్ని పూర్తిగా వృధా చేసుకొని తొందరగా పాఠశాలకు లేదా కళాశాలకు వెళ్లాలని తొందరలో ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించకుండా వెళితే ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉంది. ఇక పిల్లలందరూ అటు నూతనంగా కళాశాలకు వెళ్లాల్సిన విద్యార్థులు ఇటు తరగతి గదిని మారుస్తూ మరి ఉన్నత స్థానానికి వెళుతున్న విద్యార్థులు మీరందరికి జయభేరి న్యూస్ తరపున శుభాకాంక్షలు తెలియజేస్తూ మీ మీ జాగ్రత్తలు ఉంటూ మీ తల్లిదండ్రులకు మీ ఉపాధ్యాయులకు పేరు తెచ్చే విధంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను...

## స్బేర్ సిటీని సందర్శించిన మంత్రి నారా లోకేష్



జయభేరి, మాస్కో (రష్యా):

మాస్కోలోని స్బేర్ సిటీని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సందర్శించారు. స్బేర్ బ్యాంక్ వైస్ ప్రెసిడెంట్, రీసెర్చ్ & ఇన్నోవేషన్ డైరెక్టర్ ఆల్బర్ట్ ఎఫిమోవ్ స్బేర్ సిటీ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ ఎవ్జెనియ్ చులానోవ్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఇలియా పుల్నర్ మంత్రి లోకేష్ బృందానికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా వ్యాధినిర్ధారణ, ఇతర ఆవిష్కరణలతో కూడిన స్బేర్ బ్యాంక్ ఎటిఎంను పరిశీలించి, పనితీరును అడిగి తెలుసుకున్నారు. తర్వాత స్బేర్ సిటీ ప్రతినిధులు అక్కడి ఆర్ & డీ, క్వాంటం టెక్నాలజీ సెంటర్, ఏఐ ఆధారిత సేవలు, డిజిటల్ హెల్త్ కేర్, సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్, డిజిటల్ ఎడ్యుకేషన్ సొల్యూషన్స్ ను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అత్యంత విశ్వసనీయమైన ఎంటర్‌ప్రైజ్ హార్డ్‌వేర్ అప్‌టైమ్‌ను నిర్ధారించడం, అంతర్గత సాఫ్ట్‌వేర్ ఎకోసిస్టమ్‌లను అమలు చేయడం, స్థానికీకరించిన కార్పొరేట్ టెక్ ఆధునీకరణను ముందుకు నడపడంపై తాము దృష్టిసారించినట్లు వారు తెలిపారు. ఆటోమేటెడ్ మౌలిక సదుపాయాలు, స్మార్ట్ పరికరాల నెట్‌వర్క్‌లు, విస్తృతమైన ఎలక్ట్రిక్ వాహనాల (EV) ఛార్జింగ్ గ్రిడ్‌ల అధికలోడ్ డిమాండ్‌లను నిర్వహించగల వినూత్న విద్యుత్ వ్యవస్థలను అమలు చేయడం తమ లక్ష్యమని చెప్పారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఆవిష్కృతమైన స్బేర్ సిటీ భవిష్యత్ టెక్నాలజీకి వారధిగా నిలుస్తుందని మంత్రి లోకేష్ కొనియాడారు.

## కోటిచెరువు భూమిని వెంటనే వెనక్కివ్వు

జరిగిన ప్రెస్ మీట్‌లో ఆమె మాట్లాడుతూ.. పవన్ గనుక ఆ భూమిని ఆక్రమించలేదని చెప్తే, వెంటనే ఆ స్థలాన్ని తెలంగాణ ప్రభుత్వానికి అప్పగించి, అక్కడి నిర్మాణాలను, మట్టిని తొలగించాలని డిమాండ్ చేశారు.నీటిపారుదల శాఖ రికార్డుల ప్రకారం ఆ 10 ఎకరాల భూమి పూర్తిగా 'శిఖం' (ప్రభుత్వ) భూమి అని కవిత స్పష్టం చేశారు. కానీ రిజిస్ట్రేషన్ సమయంలో కేవలం 3 ఎకరాలను మాత్రమే శిఖం భూమిగా చూపి, మిగిలిన 7 ఎకరాలను 'మాగాణి' (ప్రైవేట్) భూమిగా మార్చేశారని.. ఇది స్పష్టమైన నిబంధనల ఉల్లంఘనే అని ఆమె ఎండగట్టారు. ఇటీవల పవన్ చేసిన "తెలంగాణ మీ అబ్బ సొత్తా.. మీ జాగీరా?" అనే వ్యాఖ్యలపై కవిత అత్యంత ఘాటుగా స్పందించారు. "అవును, ఇది కచ్చితంగా మా జాగీరే! 1,200 మంది అమరవీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ ఇది. ఇది తెలంగాణ ప్రజల సొత్తు, ఎవరి ముత్తాతలదో కాదు" అని కవిత ప్రతిస్పందించారు.ఆంధ్రప్రదేశ్‌లో రాజధానిని కూడా నిర్మించలేకపోయిన పవన్.. ఇప్పుడు తెలంగాణలో కేవలం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో బీజేపీకి సరైన స్థానిక నాయకులు లేకపోవడం వల్లే పవన్‌ను వాడుకుంటున్నారని విమర్శించారు. ప్రజా గాయకుడు గద్దర్‌కు తాను కారు కొనిచ్చి సాయం చేశానన్న పవన్ వ్యాఖ్యలను కూడా కవిత తప్పుబట్టారు. నైజాం ఏరియా నుండి తన సినిమాల ద్వారా కోట్లాది రూపాయల రెవెన్యూ సంపాదిస్తున్న పవన్.. ఇక్కడి జానపద కళాకారులను గానీ, చిన్న నిర్మాణాత్మక శక్తులను గానీ ఎప్పుడైనా ఆదుకున్నారా? అని ప్రశ్నించారు. పైగా జానపద కళాకారుల ట్యూన్లను వాడుకుంటూ వారికి కనీస గుర్తింపు ఇవ్వడం లేదని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా కవిత తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా ఆమె ఒక ఆసక్తికరమైన పోలికను తెరపైకి తెచ్చారు. "అప్పట్లో KTR (కేసీఆర్, టి. హరీశ్ రావు, రామారావు) పాలన అనుకుంటే.. ఇప్పుడు కూడా నడుస్తోంది KTR (కొండారెడ్డి, తిరుపతి రెడ్డి, రేవంత్ రెడ్డి) పాలనే" అంటూ వ్యంగ్యంగా కామెంట్ చేశారు. గతంలో దోపిడీకి కిటికీలు తెరిస్తే... ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏకంగా తలుపులే బార్లా తెరిచిందని ఆరోపించారు. ప్రభుత్వ భూములను ఇలాగే అమ్మేసుకుంటూ పోతే రాబోయే తరాలకు ఏమీ మిగలదని, ఈ ల్యాండ్ స్కామ్‌లన్నింటినీ తాము త్వరలోనే బయటపెడతామని కవిత తెలంగాణ ఎవరిదో ఒకరి తాతల, ముత్తాతల జాగీరు కాదు. ఇది బరాబర్ తెలంగాణ ప్రజల జాగీరు. 1,200 మంది అమరవీరుల త్యాగాలు, కోట్ల మంది కడుపు కట్టుకుని చేసిన సుదీర్ఘ పోరాటాల ఫలితంగా సిద్ధించిన గడ్డ ఇది అని కవిత స్పష్టం చేశారు. స్థానిక వనరులను, అస్థిత్వాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తూ, ప్రజల దృష్టిని మళ్లించేందుకు కొన్ని శక్తులు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాయని ఆమె మండిపడ్డారు. రాజ్యాంగం ప్రకారం ఎవరైనా ఎక్కడైనా రాజకీయం చేయవచ్చు కానీ, దానికి కనీస నైతికత ఉండాలని, గతంలో తెలంగాణ వనరులను దోచుకున్న వారే ఇప్పుడు మళ్లీ ఇక్కడి సెంటిమెంట్‌ను వాడుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో గత మరియు ప్రస్తుత పాలనను పోలుస్తూ 'కేటీఆర్' అనే మూడక్షరాలపై కవిత ఆసక్తికరమైన పొలిటికల్ పంచ్ వేశారు. "నాడు, నేడు.. ఎప్పుడైనా కేటీఆర్ పాలనే నడుస్తోంది" అని వ్యాఖ్యానించారు. అయితే దీనికి ఆమె ఇచ్చిన వివరణ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. నాడు 'కేటీఆర్' అంటే.. కేసీఆర్, తన్నీరు హరీష్ రావు, రామారావు అని, నేడు 'కేటీఆర్' అంటే.. కొండల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రేవంత్ రెడ్డి అని ఆమె చెప్పుకొచ్చారు. నాడు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆ ముగ్గురు నేతలు రాత్రింబగళ్లు కష్టపడి రాష్ట్ర అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేశారని కవిత గుర్తుచేశారు. కానీ నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక, పాలనను పూర్తిగా కుటుంబ సభ్యుల చేతుల్లో పెట్టి నడిపిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికే కాంగ్రెస్, బీజేపీలు కలిసి లోపాయికారీగా వ్యవహరిస్తున్నాయని ఆమె ఆరోపించారు.బీజేపీకి తెలంగాణలో క్షేత్రస్థాయిలో సొంతంగా బలమైన నాయకత్వం లేదని, కేవలం కొన్ని ఓట్ల కోసం పరాయి శక్తులపై ఆధారపడుతోందని కవిత ఎద్దేవా చేశారు. తెలంగాణ సమాజం మరియు ఇక్కడి కళలను కేవలం తమ వ్యాపారాల కోసం, రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నారే తప్ప, ఈ ప్రాంతంపై ఎవరికీ నిజమైన ప్రేమ లేదన్నారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై టీఆర్ఎస్ మరింత ఉధృతంగా పోరాడుతుందని, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిలదీస్తామని కవిత స్పష్టం చేశారు.

# వైట్ కాలర్ జాబ్‌లకు ప్రత్యామ్నాయం




**జయభేరి, హైదరాబాద్ :**

"మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా యువత ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించాలి. ఆయా రంగాల్లో స్కిల్స్ పెంచుకుంటే అవకాశాలను అందిపుచ్చుకోవచ్చు. ఏఐ కారణంగా వైట్ కాలర్ జాబ్‌లు పోతున్నాయని అందరూ ఆందోళన చెందుతున్నారు. వైట్ కాలర్ జాబ్‌లకు ప్రత్యామ్నాయం బ్లూ కాలర్ జాబ్స్. యువతరం వాటిపై దృష్టి సారించాలి. అందుకు అవసరమైన స్కిల్స్ పెంచుకోవాలి" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.

the hindu దినపత్రిక బెంగుళూరులో నిర్వహించిన TheHinduHuddle2026 చర్చా గోష్ఠిలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ది హిందూ డైరెక్టర్ N. రామ్ అడిగిన తెలంగాణ అభివృద్ధి ప్రణాళికలు, రాజకీయ, సామాజిక, పరిపాలనా, వ్యక్తిగత అంశాలకు సంబంధించిన అనేక ప్రశ్నలకు ముఖ్యమంత్రి విడమరిచి చెప్పారు. ఏఐ వల్ల ఉద్యోగాలు పోతున్నాయని ఆందోళనకర పరిస్థితుల్లో ప్రత్యామ్నాయంగా యువతలో నైపుణ్యం పెంచడానికి తెలంగాణలో అనేక చర్యలు తీసుకున్నట్టు వివరించారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, పాత పాత సిలబస్‌తో మూస పద్ధతిలో కొనసాగుతున్న ఐటీఐలను అత్యాధునిక టెక్నాలజీ సెంటర్లు లుగా అప్ గ్రేడ్ చేసిన విషయాలను చెప్పారు. తెలంగాణ సమగ్రాభివృద్ధికి రూపొందించిన TelanganaRising2047 దార్శనికత, 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా రాష్ట్రం ఎదగడానికి నిర్దేశించుకున్న భవిష్యత్తు ప్రణాళికలను వివరించారు. ప్రధానంగా రైతులు, యువత, మహిళల అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్ర భవిష్యత్తు రోడ్ మ్యాప్‌పై చర్చాగోష్టిలో సమగ్రంగా తెలిపారు.

"నిరుద్యోగ యువత ప్రాధాన్యతగా అధికారం చేపట్టిన తర్వాత తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పునరావాస కేంద్రంగా ఉండకూడదని భావించి యూపీఎస్సీ ఛైర్మన్, ఇతర సభ్యులను కలిసి చర్చించా. యూపీఎస్సీ ఎలా పని చేస్తుందో తెలుసుకున్నాం. ఎటువంటి వివాదాలు లేకుండా నియామక ప్రక్రియ ఎలా చేపడతారో తెలుసుకున్నా. దాన్ని టీజీపీఎస్సీలో అమలు చేసి 15 నెలల్లో మేం 67,760 ఉద్యోగాలు భర్తీ చేశాం. దేశంలోనే అత్యధిక సంఖ్యలో ఉద్యోగాలు ఇచ్చాం. రెండు వారాల కిందట కూడా నోటిఫికేషన్లు ఇచ్చాం. త్వరలోనే 5 వేల పోలీసు ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్ ఇవ్వబోతున్నాం అని వెల్లడించారు. రైతుల ఆత్మహత్యలకు ప్రధాన కారణం అప్పులు. గతంలో మహారాష్ట్ర, తర్వాత తెలంగాణలో ఎక్కువ సంఖ్యలో రైతులు ఆత్మహత్యలు జరిగేవి. నేను అధికారంలోకి వచ్చిన తర్వాత 25,035 రైతు కుటుంబాలకు చెందిన రూ.20,616 కోట్ల రుణాలను మాఫీ చేశా. ఇది దేశంలోనే అత్యధిక రుణమాఫీ. 2024-25 సంవత్సరంలో రైతు ఆత్మహత్యలు లేని రాష్ట్రం తెలంగాణ అని NCRB నివేదిక పేర్కొంది. ఎన్‌సీఆర్‌బీ కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో పనిచేస్తుంది. రైతులు ఇప్పటి వరకు కనీస మద్దతు ధర కోసం పోరాడారు.. నేను ఎమ్మార్పీ ఇవ్వడంతో పాటు ధాన్యం రైతులకు క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇచ్చాను. ధాన్యం సేకరణను కేంద్రం పట్టించుకోవడం లేదు. ఎమ్మార్పీ ప్రకటించి చేతులు దులుపుకోవడం సరికాదు. తెలంగాణలో ధాన్యం, మొక్కజొన్నతో పాటు ఇతర పంటలు సేకరిస్తున్నాం. రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేలు ఇస్తున్నాం.. వాటిని రైతులు ఎరువులు, పెట్టుబడికి ఉపయోగిస్తున్నారు. మహిళా సాధికారితకు మేం చేస్తున్న కృషిలో భాగంగా తెలంగాణలోని స్వయం సహాయక సంఘాల్లోని 67 లక్షల మంది మహిళలకు సున్నా వడ్డీతో 60 వేల కోట్ల రుణాలు తీసుకున్నారు. ఆ వడ్డీలను మేం కడుతున్నాం. మహిళా సంఘాలు 1000 బస్సులు కొనుగోలు చేశారు. పునరుత్పాదక ఇంధన రంగంలోకి మా మహిళా సంఘాలు వచ్చాయి. వాళ్లకు పెట్రోల్ బంక్‌లు ఇచ్చాం. సోలార్ ప్లాంట్లు ఇచ్చాం. ప్రతి ప్రభుత్వ సంస్థ వద్ద మా మహిళా సంఘాల సభ్యులు క్యాంటీన్లు నడుపుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పన మహిళా సంఘాలకు అప్పగించాం. వాళ్లు సంతోషంగా ఉన్నారు.

తెలంగాణ అభివృద్ధికి సంబంధించి మాకు సమగ్రమైన ప్రణాళిక ఉంది. 160 కిలోమీటర్ల ఔటర్ రింగు రోడ్డు పరిధిలోని నగర ప్రాంతాన్ని కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ, ఓఆర్ఆర్ నుంచి త్రిబుల్ ఆర్ మధ్య ప్రాంతాన్ని పెరీ అర్బన్ రీజియన్ ఎకానమీ, ఆర్ఆర్ఆర్ వెలుపల ప్రాంతాన్ని రూరల్ అగ్రికల్చరల్ రీజియన్ ఎకానమీ గా వర్గీకరించి ఆ విధమైన ప్రణాళికలతో ముందుకు వెళుతున్నాం.

గతేడాది డిసెంబరు 7, 8, 9 గ్లోబల్ సమ్మిట్ నిర్వహించాం. పాలసీ డాక్యుమెంట్ విడుదల చేశాం. క్యూర్‌లో సర్వీస్, ప్యూర్‌లో మ్యానుఫ్యాక్చర్, రేర్‌లో అగ్రికల్చర్‌కు ప్రాధాన్యం ఇస్తున్నాం. క్యూర్‌ను నెట్ జీరో సిటీగా మార్చనున్నాం. పాలసీకి తగినట్లు ప్రణాళిక అమలు చేస్తున్నాం. ఏడాదికి రూ. 2000 కోట్లు నష్టపోతున్నా మేం క్యూర్ పరిధిలో ఈవీ వాహనాలనే వాడాలని నిర్ణయించాం. అందుకోసం ఈవీ వాహనాలపై ట్యాక్స్ ఎత్తివేశాం. మెట్రో విస్తరణ చేపడుతున్నాం. హైదరాబాద్ లో చెరువుల ఆక్రమణలు తొలగించి వాటి పునరుద్ధరణ చేపడుతున్నాం. వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ నిర్మిస్తున్నాం. ప్యూర్ పరిధిలో మ్యానుఫాక్చర్ రంగాన్ని ప్రోత్సహిస్తున్నాం. మేం 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం. ఇక్కడ ఫార్చ్యూన్ 500 కంపెనీలు పెట్టుబడులు పెట్టేలా ఆహ్వానిస్తున్నాం.

తెలంగాణ పొరుగు రాష్ట్రాలతో పోటీ పడటం లేదని, చైనా, జపాన్, సౌత్ కొరియా, జర్మనీల పురోగతి గమనించిన తర్వాత వాటితో పోటీపడుతున్నాం. పెట్టుబడులకు చైనా+1 గమ్యస్థానాల గురించి ఆలోచన వచ్చినప్పుడు తెలంగాణ పోటీపడుతోంది. నేను ఎవరి దగ్గరైనా సరే నేర్చుకోవడానికి ఇబ్బంది పడను. సాగునీటి ప్రాజెక్టు దగ్గరకు వెళితే అసిస్టెంట్ ఇంజినీర్ దగ్గర నుంచి తెలుసుకోవడానికి కూడా మోహమాటపడను. ఎందుకంటే ఆయనకే అసలైన సమస్య తెలుసు. దానిని ఎలా పరిష్కరించాలో తెలుసు. త్వరలోనే నేను చైనా సందర్శిస్తా. నేను నేర్చుకుంటా. హార్వర్డ్‌లో పది రోజులు కోర్సు చేశా. చైనాను సందర్శించి ఉత్తమమైన పద్ధతులను తెలుసుకుంటా. నేను 2006 నుంచి 2023 వరకు 17 ఏళ్లు ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ఎంతో తెలుసుకున్నా.

ప్రజా సమస్యపై పోరాడా. అందుకే నన్ను తప్పుదోవ పట్టించలేరు. చిన్నరైతు, నిరక్షరాస్యులు సైతం తమ దగ్గర ఉన్న సమాచారంతో తన కామన్‌సెన్స్‌తో పరిష్కారం చూపుతారు. పరిపాలనలో కామన్ సెన్స్ అతి ముఖ్యమైన అంశం. మీడియాలో వచ్చే వార్తలు బ్యాక్ ఆఫీస్ సమాచారంగా చూస్తా. గతంలో రాష్ట్రాన్ని పాలించే అవకాశం వచ్చిన వారు పాలకులుగా భావించారు. నేను సేవ చేయడానికి వచ్చిన ప్రజా ప్రతినిధిగా భావించా. సామాన్యుల సమస్యలు ఏమిటో అర్థం చేసుకున్నాను. ప్రత్యేకించి యువత, రైతు కూలీలు, మహిళల సమస్యలు తెలుసుకున్నా. నా రాజకీయ జీవితమంతా ప్రజలు, సామాన్యుల కోసం పోరాడా. నాకు ఎటువంటి రాజకీయ నేపథ్యం లేదు. ఎటువంటి మద్దతు లేదు. నేను వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చా. మాది వ్యవసాయ కుటుంబం. తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో ఈ స్థాయికి వచ్చా" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు.



## యాదగిరిశుడి సేవలో శివానంద స్వామి

**జయభేరి, యాదగిరిగుట్ట, జూన్ 06 :**

తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న నృసింహ క్షేత్రమైన యాదగిరిగుట్టను శనివారం సాయంత్రం అలంపుర క్షేత్రాదిశులు శ్రీశ్రీ శివానంద స్వామి వారు స్వామి వారిని దర్శించుకున్నారు. తెలంగాణ రాష్ట్రానికి యాదాద్రి క్షేత్రం మణిమకుటముగా నిలుస్తుందని క్షేత్రాన్ని దర్శించే భక్తులకు దీర్ఘకాలిక వ్యాధులు కూడా నయం జరిగి ఆరోగ్యవంతులుగా అవుతున్నారని.. స్వామివారి అనుగ్రహం చేత రాష్ట్రమంతా సుభిక్షంగా ఉండాలని కోరుకోవటం జరిగింది. ప్రజలందరు సుఖ సంతోషాలతో, పాడి పంటలతో వర్ధిల్లాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు.. ప్రధాన అర్చకులు శ్రీమాన్ సురేంద్ర బట్టర్ గారు స్వామివారి ప్రసాదం ఆశీర్వాదం అందించారు.. శ్రీ రాజేశ్వర్ స్వామి, శ్రీనివాస్ గురుస్వామి, ధనుంజయ, శివ, కార్తీక్ పాల్గొన్నారు.

## పట్టణంలో పారిశుద్ధ్య సమస్య లేకుండా చేస్తాం

- యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్‌పర్సన్ గుండ్లపల్లి వాణీ-భరత్‌గౌడ్



**జయభేరి, యాదగిరిగుట్ట, జూన్ 06 :**

వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని యాదగిరిగుట్ట పట్టణంలోని పారిశుద్ధ్య సమస్యలు లేకుండా చూస్తామని యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్‌పర్సన్ గుండ్లపల్లి వాణీభరత్‌గౌడ్ తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం యాదగిరిగుట్ట పట్టణంలోని 4,5,6 వార్డులలో వార్డు సభ నిర్వహించారు. సాలిడ్ వెస్ట్ మేనేజిమెంట్ రూల్స్,2026,జల్ సంచయ్ జల్ భగీరత పథకం క్రింద ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టడం,మురికి కాలువల శుభ్రం చేయడం,పూడిక తీయు పనులు,వర్షాకాల సంసిద్ధత పైన కార్యాచరణ ప్రణాళిక,మంచి నీటి సరఫరా,నిర్వహణ,నీరు నిలువ ప్రాంతాల నివారణ, పారిశుద్ధ్యం,రోడ్ల నిర్వహణ, వీధి దీపాలు,మొక్కలు, పర్యావరణ సంరక్షణ కార్యక్రమములు,ఫిర్యాదుల పరిష్కారంతో పాటు తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ బరిగే రమ్య రామచందర్, మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు కాటబత్తిని స్వప్న ఆంజనేయులు,మాలోతు సరోజ,కర్రె మాధవి ప్రవీణ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రహీమసలాం, షరీఫ్‌తో పాటు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట కేంద్రంగా బీజేపీ శిక్షణా శిబిరం

- బండారు దత్తాత్రేయ, కిషన్‌రెడ్డి, డీకే అరుణ, రఘునందన్‌రావు



**జయభేరి, యాదగిరిగుట్ట, జూన్ 06 :**

యాదగిరిగుట్ట కేంద్రంగా బీజేపీ పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ శిక్షణా శిబిరాన్ని నిర్వహించారు. శనివారం హైదరాబాద్ డివిజన్ శిక్షణా కేంద్రాలను యాదగిరిగుట్ట పట్టణ పరిధిలోని ఓ రిసార్ట్స్ పాటు వడాయిగూడెంలోని ఆర్యవైశ్య సత్రంలో నిర్వహించారు. శిక్షణా శిబిరాలలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర గనుల,మైనింగ్ శాఖ మంత్రి కిషన్‌రెడ్డి, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ,బీజేపీ తెలంగాణ ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్ జీ,దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు,భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ తదితరులు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు,కార్యకర్తలకు దిశానిర్దేశం చేసి రానున్న ఎన్నికల్లో తెలంగాణలో పార్టీ గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. యాదగిరిగుట్టకు వచ్చిన నేతలకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్‌గౌడ్ పాటు స్థానిక నేతలు ఘన స్వాగతం పలికారు.

**యాదగిరీశుడి సేవలో..**

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని బీజేపీ ప్రముఖులు దర్శించుకున్నారు. శిక్షణా శిబిరంలో భాగంగా యాదగిరిగుట్టకు వచ్చిన మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ,మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.అనంతరం వేదాశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు స్వామి వారి లడ్డు ప్రసాదం,జ్ఞాపికను అందజేశారు. వారి వెంట స్థానిక నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నీటి గుంతలో పడి ఇద్దరు అక్కాచెల్లెళ్లు మృతి

ఖాజీపేట మండలం దుంపలగట్టు గ్రామంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన వనం సంజన (18), వనం అర్చన (14) అనే అక్కాచెల్లెళ్లు నీటి గుంతలో పడి మృతి చెందారు. పందుల పెంపకమే జీవనాధారంగా ఉన్న వీరు ప్రతిరోజులాగే తమ తల్లి శివవాణి, తమ్ముళ్లు గౌతమ్, కార్తీక్‌లతో కలిసి పందులను మేపేందుకు గ్రామ శివారులోని నీటి గుంత వద్దకు వెళ్లారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు సంజన, అర్చన నీటి గుంతలో పడి మునిగిపోయారు. సమాచారం అందుకున్న గ్రామస్థులు వెంటనే సహాయక చర్యలు చేపట్టినా అప్పటికే ఇద్దరూ మృతి చెందినట్లు తెలిసింది. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు కుమార్తెలు దుర్మరణం చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



## రావల్ కోల్ లో శివాజీ మహరాజ్ విగ్రహ ఆవిష్కరణ

**జయభేరి, మేడ్చల్ :**

ఎల్లంపేట్ మున్సిపాలిటీ రావల్ కోల్ లో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్నీ ఎమ్మెల్యే మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలోని యువత చత్రపతి శివాజీ మహారాజును ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని ఎమ్మెల్యే మల్లారెడ్డి హితవుపలికారు. దేశానికి యువత విన్నముక లాంటిదని, భవిష్యత్తులో రాజకీయ రంగంతోపాటు ఇతర రంగాలలో కూడా యువతదే పై చేయి ఉంటుందని మల్లారెడ్డి వ్యాఖ్యానించారు. గతంలో కంటే రావల్ కోల్ గ్రామం ఎంతో అభివృద్ధి చెందిందని, రావల్ కోల్ నడిబొడ్డున భారీ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని మల్లారెడ్డి అన్నారు. విగ్రహ దాతలు హారత్ రెడ్డి, మహేందర్, వెంకటేష్ గుప్తా, మామిండ్ల బాలేష్ యాదవ్ వారి మిత్రబృందాన్ని మల్లారెడ్డి అభినందించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు

- విచారణకు హాజరయిన ఎంపి చామల

**జయభేరి, హైదరాబాద్ :**

ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో భాగంగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్రెడ్డి శనివారం సిట్ అధికారుల ఎదుట హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. "2023 జులైలో నేను టీపీసీసీ మీడియా కమిటీ ఛైర్మన్గా ఉన్న సమయంలో నా ఫోన్ ట్యాప్ అయిందని అధికారులు చెప్పారు. అప్పుడు పీసీసీ చీఫ్ రేవంత్రెడ్డికి సన్నిహితంగా ఉన్నాను. ఆయన టీమ్ సభ్యుడిగా ఉన్నందుకు నా ఫోన్ ట్యాప్ చేశారు.

# ఘనంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య జన్మదిన వేడుకలు

**జయభేరి, యాదగిరిగుట్ట :**



ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. యాదగిరిగుట్ట పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో ఘనంగా జరిగాయి. యాదగిరిగుట్ట పట్టణంలోని బీర్ల నివాసంలో కాంగ్రెస్ నేతలు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు భారీగా హాజరై జన్మదిన వేడుకలు నిర్వహించారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అర్చకులు బీర్ల అయిలయ్యకు ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా అర్చకులకు నిత్యావసర ఆహార సరుకులను పంపిణీ చేశారు. అభిమానులు ఏర్పాటు చేసిన భారీ క్రేన్ గజమాలతో బీర్ల అయిలయ్యను ఘనంగా సత్కరించారు. సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత నిస్తూ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించగా,పలువురు యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ చేసి వారి విద్యాభివృద్ధికి తన సహకారాన్ని తెలియజేశారు. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ,మహిళా కమిషన్ చైర్‌పర్సన్ బంద్రు శోభారాణి, అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు,జాయింట్ కలెక్టర్ వెంకారెడ్డి,భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డితో పలువురు అధికారులు బీర్ల అయిలయ్యను సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని బీర్ల అయిలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు.

**నారసింహుడికి బీర్ల అయిలయ్య దంపతులు పూజలు..**

తన పుట్టిన రోజును పురస్కరించుకొని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య దంపతులు యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు వేదాశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు స్వామి వారి లడ్డు ప్రసాదం, జ్ఞాపికను అందజేశారు.





## వెంకటవీరయ్య కు జిపి సిబ్బంది మండల కమిటీ పరామర్శ

- మండల అధ్యక్షుడు కందగట్ల యాకన్న, ప్రధాన కార్యదర్శి కారేం సురేష్



**జయభేరి, దంతాలపల్లి, జూన్ 06 :**

మండలం వేములపల్లి గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ పంతం వెంకటవీరయ్యకు గ్రామపంచాయతీ పనిలో భాగంగా పనిలో పాముకాటుకు గురి వడంతో ఆసుపత్రిలో చికిత్స అనంతరం గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం, వెంకట వీరయ్య ఇంటివద్ద ఆయన ను పరామర్శించారు.

ధైర్యాన్ని చెప్పి ఎప్పటికీ ఐకమత్యంతో మన కమిటీ అండగా ఉంటుందని ఎవరికి ఏ సమస్య వచ్చినా ముందుంటుందని మండల కమిటీ అధ్యక్షుడు కందగట్ల యాకన్న అన్నారు, ఈ కార్యక్రమంలో మండల ప్రచార కార్యదర్శి సైదులు, కృష్ణ, రామన్న, బాస్కర్,యాకయ్య, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ లోటస్ ప్రారంభం

జయభేరి, హైదరాబాద్, జూన్ 6:

తెలంగాణలో బీజేపీ పుంజుకునే ప్రయత్నంలో పడింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ లను తట్టుకుని తెలంగాణలో ముందుకు రావడం అంత సులువు కాదు. అందుకే రానున్న కాలంలో బీజేపీలో కీలక నేతలను ఆ పార్టీల నుంచి చేర్చుకునే అవకాశముంది. ఇప్పటి నుంచే నియోజకవర్గాల వారీగా తెలంగాణలో బీజేపీ సర్వేలు చేయిస్తుంది. ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ గెలుపు గుర్రాలకు మాత్రమే టిక్కెట్లు ఇవ్వాలని నిర్ణయించింది. అందుకోసం అవసరమైతే ఇతర పార్టీల నేతలను కూడా ఆహ్వానించి వారికి కండువా కప్పేయాలని డిసైడ్ అయింది. దక్షిణాదిన బలపడాలనుకుంటున్న బీజేపీ తెలంగాణను లక్ష్యంగా చేసుకుంది.వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో ఎలాగైనా అధికారంలోకి రావాలని భావించి పార్టీ కేంద్ర నాయకత్వం తరచూ రాష్ట్ర నాయకులతో సమావేశమవుతున్నారు. నేతలంతా సమైక్యంగా నిలిచి ఇతర పార్టీల నేతలను ఆహ్వానించేందుకు అవసరమైన స్కెచ్ లను రూపొందించాలని ఇప్పటికే రాష్ట్ర పార్టీ నేతలకు ఆదేశించినట్లు తెలిసింది. తెలంగాణలో గత శాసనసభ ఎన్నికల్లో ఎనిమిది స్థానాలను, పార్లమెంటు ఎన్నికల్లో ఎనిమిది స్థానాలను గెలుచుకున్న సంగతి తెలిసిందే. మరికొంత గట్టిగా ప్రయత్నిస్తే ఈసారి అధికారంలోకి రావడం ఖాయమని అంటున్నారు.బీఆర్ఎస్ లో కీలక నేతలను రప్పించడానికి కూడా కేంద్రం స్థాయిలో నేతలు పావులు కదుపుతున్నారన్న ప్రచారం ఇటీవల కాలంలో ఊపందుకుంది. ఇప్పటికే పార్టీ నాయకత్వంపైన, మరోసారి అధికారంలోకి వస్తామన్న నమ్మకం లేని కొందరు నేతలు బీజేపీ వైపు చూస్తున్నట్లు గుర్తించిన అధినాయకత్వం త్వరలోనే ఆపరేషన్ ను ప్రారంభించే అవకాశాలున్నాయని పార్టీ సీనియర్ నేతలు కూడా అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే కొందరు నేతలు బీజేపీ టాప్ లీడర్లతో టచ్ లోకి వెళ్లారని, అయితే సర్వే నివేదికలు వచ్చిన తర్వాత మాత్రమే వీరి చేరికలు ఉంటాయని చెబుతున్నారు. మొత్తం మీద తెలంగాణలో బీజేపీ భారీ స్కెచ్ తో ముందుకు వెళుతుంది. మరి చివరకు ఏం జరుగుతుందో చూడాలి.



### నార్త్ తెలంగాణ...

ఉత్తర తెలంగాణ జిల్లాల్లో బీజేపీ ఒక నిశ్శబ్ద విప్లవానికి తెరలేపింది. గతంలో తాము జెండా పాతిన దుబ్బాక, హుజూరాబాద్‌లతో పాటు ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల గ్రామీణ ప్రాంతాల్లో కాషాయ దళం ప్రయోగించిన హైపర్ లోకల్ గ్రౌండ్ స్ట్రాటజీ ఇప్పుడు రాష్ట్ర రాజకీయ నిపుణులను సైతం ఆశ్చర్యపరుస్తోంది. ప్రత్యర్థుల వ్యూహాలకు చిక్కకుండా, క్షేత్రస్థాయిలో ఓటు బ్యాంక్ పునాదులను కదిలించేలా బీజేపీ మాస్టర్ ప్లాన్ వేసింది. ప్రస్తుతం తెలంగాణ పల్లెల్లో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులు, స్థానిక కమిటీల నియామకాలు, పాత సివిల్ వివాదాల చుట్టూ కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య తీవ్ర ఆధిపత్య పోరు నడుస్తోంది. ఈ రెండు పార్టీల గ్రూపు తగాదాలతో విసిగిపోయిన తటస్థ ఓటర్లను, ఏ వర్గంలోనూ చేరలేక ఇబ్బంది పడుతున్న సగటు గ్రామీణ యువతను బీజేపీ చాకచక్యంగా తన వైపు తిప్పుకుంటోంది.స్థానికంగా ఎవరు గెలిచినా పాత కక్షలు తప్పవని.. అదే కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీతో నడిస్తే పొలిటికల్ ప్రొటెక్షన్ ఉంటుందని వివరిస్తోంది. బలమైన భరోసాను ఇస్తూ కాంగ్రెస్, బీఆర్ఎస్ కేడర్ నైరాశ్యాన్ని క్యాష్ చేసుకుంటోంది. పెద్దగా ప్రెస్ మీట్లు పెట్టకుండానే, ఊళ్లల్లో ప్రత్యామ్నాయ శక్తులుగా బీజేపీ స్థానిక నాయకత్వం ఎదుగుతోంది.ఉత్తర తెలంగాణ రాజకీయాలను ఎప్పుడూ కుల సమీకరణాలే శాసిస్తాయి. దీనిని పక్కాగా అర్థం చేసుకున్న కాషాయ దళం.. ఈ సారి సరికొత్త సోషల్ ఇంజనీరింగ్‌కు తెరలేపింది. ఇందులో భాగంగా క్షేత్రస్థాయిలో కింది సామాజిక వర్గాలను టార్గెట్ చేసింది. బలమైన బీసీ సామాజిక వర్గాలైన మున్నూరు కాపు, పద్మశాలి, యాదవ, గౌడ, ముదిరాజ్ సంఘాలతో ప్రత్యేకంగా సమావేశమవుతోంది. దళిత, గిరిజన ఉపకులాల స్థానిక పెద్దలతో చర్చలు జరుపుతోంది.గ్రామంలో ఐదారు కుటుంబాలను లేదా కనీసం 10 ఓట్లను ప్రభావితం చేయగల సామర్థ్యం ఉన్న ఈ కీలక వ్యక్తులను బీజేపీ నేతలు నేరుగా కలిసి మాట్లాడుతున్నారు. వారి సామాజిక సమస్యల పరిష్కారానికి తాము ఉన్నామంటూ ఒక సామాజిక అనుబంధాన్ని ముమ్మరంగా పెంచుకుంటున్నారు. ఈ మైక్రో లెవెల్ ప్లానింగ్ వల్ల పైకి ఓటర్లు సైలెంట్‌గా ఉన్నా, లోపల మాత్రం కాషాయం వైపు మొగ్గు చూపుతున్నారు. గ్రామాల్లో ఉండే యువజన సంఘాలు, డిజిటల్ నెట్‌వర్క్‌లను బీజేపీ లీడర్లు అత్యంత చాకచక్యంగా వాడుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వ పతాక స్థాయి పథకాలు, ఉపాధి అవకాశాలను వివరిస్తూ వాట్సాప్ గ్రూపుల ద్వారా విస్తృతంగా ప్రచారం సాగిస్తున్నారు. వ్యవసాయ రంగంలో స్థానిక రైతు గ్రూపులతో మమేకమవుతూ.. పంటల కొనుగోళ్లు, స్థానిక మౌలిక వసతుల లోపాలను కాంగ్రెస్, బీఆర్ఎస్ వైఫల్యాలుగా ప్రొజెక్ట్ చేయడంలో సక్సెస్ అవుతున్నారు. ఫలితంగా, యూత్ క్లబ్‌లు, రచ్చబండల దగ్గర పొలిటికల్ డిస్కషన్స్ నెమ్మదిగా బీజేపీకి అనుకూలంగా మారుతున్నాయి.ఈ నిశ్శబ్ద ఆపరేషన్ అంతా తక్షణ హడావుడి కోసం కాదు, రాబోయే సార్వత్రిక ఎన్నికల నాటికి ఉత్తర తెలంగాణను బీజేపీకి బలమైన కోటగా మార్చడమే దీని ప్రధాన లక్ష్యం. కాంగ్రెస్ అధికార బలంతో, బీఆర్ఎస్ పాత క్యాడర్ బలంతో కొట్టుకుంటుంటే.. బీజేపీ ఏకంగా ఓటు బ్యాంక్ పునాదులనే మార్చేస్తోంది. క్షేత్రస్థాయిలో కుల సంఘాల మద్దతు, తటస్థుల భరోసా తోడైతే, రాబోయే రోజుల్లో ఉత్తర తెలంగాణలో బీజేపీని ఢీకొట్టడం ప్రత్యర్థులకు అంత సులువు కాదనేది రాజకీయ విశ్లేషకుల అంచనా.



## ఘనంగా ఎలగల రాజయ్య జన్మదిన వేడుకలు

జయభేరి, తుర్కపల్లి, జూన్ 06 :

తుర్కపల్లి మండల కేంద్రంలో మండల రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు వెలగల రాజయ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కుక్కుటపు నవీన్ కుమార్, గౌరవాధ్యక్షుడు కందుకూరి అమర్నాథ్, ఉపాధ్యక్షులు సర్వం నాయక్, వీరస్వామి మండల ప్రధాన కార్యదర్శి గడ్డమీది మురళి, గూగుల్ ఇస్మాయిల్, ఆదిమూలం సత్యనారాయణ, తునికి శ్రీనివాస్ గౌడ్, వెంకట స్వామి, డీలర్లు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయ శంకర్ బడిబాట కార్యక్రమం



జయభేరి, దేవరకొండ :

ప్రొఫెసర్ జయ శంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా దేవరకొండ పట్టణంలోని 4వ వార్డులో విద్యార్థులు ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుటకు పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేవరకొండలో అడ్మిషన్స్ తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు చేరిపల్లి శ్రీనివాసులు మరియు ఉపాధ్యాయులు హెప్సిబా మేడం, హేమ్లా, కే అంజయ్య, నక్క కొండయ్య, చేరిపెల్లి కళ్యాణి మరియు మాజీ వార్డు సభ్యులు ఉప్పల వెంకటేశ్వర్లు కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వార్డులో కౌన్సిలర్ అంకూరు సుమలత రాజేష్ పాల్గొని ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను, ఉచితంగా పాఠ్య పుస్తకములు నోట్ బుక్స్, నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందిస్తారని ఇట్టి అవకాశాన్ని ఉపయోగించు కోవాలని కోరారు.

## జైపాల్ నాయక్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కేతావత్ భిల్యా నాయక్



జయభేరి, చింతపల్లి :

చింతపల్లి మండల పరిధిలోని బోటిమిది తండా కు చెందిన బీల్యా నాయక్ ప్రియ శిష్యుడు జైపాల్ నాయక్ జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ అనంతరం నిండు నూరేళ్లు సంతోషంగా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఆనందంగా మెలగాలని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కిషన్ నాయక్, వార్డు సభ్యులు బాస్కర్ నాయక్, సుమన్, గోవిందర్, శివ, వంశి శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే సభలు

- దుబాసి వెంకటస్వామి, కౌన్సిలర్
- వార్డులో సమస్యల పరిష్కారానికి కమిషనర్ కు విన్నపం



జయభేరి, పరకాల, జూన్ 06:

పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక వార్డు సభను నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ దుబాసి వెంకటస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సభకు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై, తమ వార్డులో నెలకొన్న వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ వెంకటస్వామి మాట్లాడుతూ ప్రజల నుండి స్వీకరించిన వినతులను క్రోడీకరించి, వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వార్డులో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి పనుల కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ పోతరాజు పవన్ కి వినతిపత్రం అందజేశారు. వార్డు సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తామని కౌన్సిలర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, వార్డు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# బీర్ల ఐలయ్య జన్మదిన వేడుకలు

జయభేరి, తుర్కపల్లి, జూన్ 06 :



తుర్కపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు తుమ్మల మమతా తిరుపతిరెడ్డి, సర్పంచులు బొత్త రాములు, సోమల వెంకటేశం రాజారాం నాయక్, జేరిపోతుల కరుణాకర్ కర్రే మాధవి కరుణాకర్ గౌడ్, గుండ సిద్ధులు ధూప్ సింగ్ నాయక్, దొనకేని రేణుక వెంకటేష్ యాదవ్, సోన్నాయిల రఘు, బానోతు బుల్లి వీరన్న నాయక్, భూక్య సంతోష్ నాయక్, సురేందర్ నాయక్ మండల ఉపాధ్యక్షులు పనిగట్ల సుదర్శన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్టు నాయక్, జిల్లా నాయకులు దేవరుప్పల ఐలయ్య, భాస్కర్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అమెరికాలో తెలుగు యువకుడి మృతి

జయభేరి, మేడ్చల్ :

అమెరికాలోని న్యూయార్క్‌లో ఓ తెలుగు యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. మేడ్చల్ జిల్లా గుండ్లపోచంపల్లికి చెందిన కుంచ అన్షుల్ పిజ్జా డెలివరీ బాయ్‌గా పనిచేస్తుండగా గుర్తుతెలియని దుండగులు కాల్పులకు తెగబడ్డారు. రాత్రి సమయంలో పిజ్జా డెలివరీకి వెళ్లిన అన్షుల్‌పై గన్‌తో కాల్పులు జరపడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. తన అన్న మృతదేహాన్ని వీలైనంత త్వరగా భారత్‌కు తీసుకురావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను మృతుడి సోదరి తన్వి వేడుకుంటున్నారు. సోమవారం మృతదేహం భారత్‌కు చేరే అవకాశం ఉందని అధికారులు తెలిపినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలను మృతుడి సోదరి తన్వి మీడియాతో వెల్లడించారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక వార్డు సభ

- ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు
- వార్డు సమస్యల పరిష్కారానికి కృషి
- పలు సమస్యల వినతులను అందించిన ప్రజలు
- వార్డు సభలను సద్వినియోగం చేసుకోవాలి వార్డు కౌన్సిలర్ నేనావత్ నేనావత్ శ్రీకన్య సేవ్య నాయక్



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ పట్టణంలోని ఐదవ వార్డ్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వార్డు సభ శనివారం బంజారా కాలనీలోని అంగన్వాడి కేంద్రం వద్ద జరిగింది. ఈ వార్డు సభకు ముఖ్య అతిథిగా దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజా వెంకటేశ్వర్లు హాజరు కాగా ఐదో వార్డ్ కౌన్సిలర్ నేనావత్ శ్రీకన్య సేవ్య నాయక్ సభ అధ్యక్షతన వార్డు సభ జరిగింది. ఈ సందర్భంగా వార్డులోని ప్రజలు వివిధ సమస్యలపై మాట్లాడి ప్రజా సంక్షేమ పథకాలపై దరఖాస్తులను అందించారు. మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ వచ్చే వర్షాకాల మొక్కలు నాటడం ఇండ్లలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవడంతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారానే తద్వారా రోగాలకు నివారణ జరుగుతుందని తెలిపారు. ఎస్ డబ్ల్యూ ఎం నియమాలు 2026 అమలు వ్యర్థాల నిర్వహణ పర్యావరణ పరిరక్షణ మొక్కల పెంపకం మురుగు కలవల శుభ్రత వర్షాన్నిటి నిర్వహణ తదితరంశాలపై వార్డు అధికారి ఈ ఆనంద్ వివరించగా ఈ కార్యక్రమంలో కమిషనర్ రామ దుర్గారెడ్డి మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోటే పురపాలక అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ గౌడ్ మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు విద్యుత్తు లైన్మెన్ విజయ్, ఆర్ పి గాయత్రి, అంగన్వాడి టీచర్ సుశీల, కాలనీ మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మరో భూదొంగ అరెస్టు

జయభేరి, హైదరాబాద్ :

తెలుగు రాష్ట్రాలలో పెట్టుబడుల పేరుతో హైదరాబాద్ కొల్లూరులో వివాదాస్పద భూములు తమవంటూ ప్రీ లాంచ్ కింద సుమారు రూ.100 కోట్ల రూపాయలు వసూలు చేసి పరారీలో ఉన్న మెసారా ఇన్ఫ్రా డెవలపర్ అధినేత మారెళ్ళ పెంచల సుబ్బారెడ్డిని మాదాపురం పోలీసులు అరెస్టు చేశారు. సుబ్బారెడ్డి శనివారం ఉదయం హైటెక్ సిటీలో ఒక హోటల్లో బ్రేక్ ఫాస్ట్ చేస్తుండగా సమాచారం తెలుసుకున్న బాధితులు, మాదాపురం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సుబ్బారెడ్డి బ్రేక్ ఫాస్ట్ చేస్తున్న హోటల్ కి వెళ్లిన పోలీసులు, సుబ్బారెడ్డిని అరెస్టు చేశారు. ఏపీలో కూడా సుబ్బారెడ్డి పై కేసులు నమోదై ఉన్నాయి. నెల్లూరు జిల్లాలో పెంచల సుబ్బారెడ్డి పై పలు కేసులు నమోదయ్యాయి. తెలంగాణ రాష్ట్రం వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్పను కూడా కోటి రూపాయలు మోసం చేసిన దాంట్లో సుబ్బారెడ్డి పై గద్వాల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయింది. ఇతను గత రెండేళ్లుగా వివాదాస్పద భూములపై ప్రీ లాంచ్ వెంచర్లంటూ అందమైన బ్రోచర్లతో వందలాదిమందిని ముంచి సుమారు 100 కోట్లకు పైగా దోచుకున్న విషయం అందరికీ తెలిసిందే. ఎట్టకేలకు బాధితులకు చిక్కిన మారెళ్ళ పెంచల సుబ్బారెడ్డి మాదాపురం పోలీసులు అదుపులో ఉన్నాడు. లేని భూమిని ఉన్నట్టు చూపించి కోట్ల రూపాయలు వసూలు చేసి పరారీలో ఉన్న సుబ్బారెడ్డి ఇప్పుడు అరెస్టు అయ్యాడు.

## గురిజపల్లి ప్రకాష్ రావుని పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి



జయభేరి, పరకాల, జూన్ 06:

బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గురిజపల్లి ప్రకాష్ రావు అత్త పిన్నింటి సుగుణమ్మ ఇటీవలే మృతిచెందగా నేడు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియచేసిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి. ధర్మారెడ్డి వెంట పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.



# భరించలేకపోయా..

పాపులర్ కామెడీ షో జబర్దస్త్ కు చాలా ఏళ్ల పాటు యాంకర్ గా చేసింది అనసూయ భరద్వాజ్. అయితే ఉన్నట్టుండి ఆ షోకు గుడ్ బై చెప్పేసింది అందాల తార. ఇప్పుడు వెండితెరపై రాణిస్తోన్న ఆమె సహాయక నటి పాత్రలు చేస్తూ బిజీ బిజీగా ఉంటోంది. అయితే తనకు ఎంతగానో గుర్తింపు తెచ్చిన జబర్దస్త్ ను వదిలేయడానికి గల కారణాలపై అప్పుడప్పుడు మాట్లాడుతుంటుంది అనసూయ. తాజాగా మరోసారి జబర్దస్త్ గురించి ఇన్ డైరెక్ట్ కామెంట్స్ చేసింది అనసూయ. ఈ పాపులర్ కామెడీ షోను వదిలిపెట్టడానికి గల కారణాలపై ఓపెన్ గా మాట్లాడింది. గతంలో కొన్ని సామాజికాంశాలపై తను తీసుకున్న స్టాండ్స్, నిర్మొహమాటంగా చెప్పిన వ్యక్తిగత అభిప్రాయాల వల్ల.. సదరు మేకర్స్ క్రియేటివిటీకి తను పెద్ద అడ్డుకట్టలా మారానని, అందుకే తనపై నెగెటివ్ ముద్ర వేశారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. తన గొంతు నొక్కేయాలని చూశారని, అందుకే ఒక పాపులర్ షో నుంచి తాను పూర్తిగా తప్పుకున్నట్లు అనసూయ వాపోయింది. కాగా టెలివిజన్ యాంకర్ గా కెరీర్ ప్రారంభించిన అనసూయ కెరీర్ ప్రారంభంలో కొన్ని సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు పోషించింది. అయితే ఎప్పుడైతే జబర్దస్త్ లోకి అడుగు పెట్టిందో అనసూయ క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. తన అందం, చలాకీతనం, ముద్దు ముద్దు మాటలతో తెలుగు బుల్లితెర ఆడియన్స్ కు బాగా చేరువైంది అందాల తార. కానీ ఉన్నట్టుండి జబర్దస్త్ నుంచి బయటకు వచ్చి అందరినీ ఆశ్చర్యపరిచింది ముద్దుగుమ్మ. అదే సమయంలో క్షణం, సోగ్గాడే చిన్ని నాయనా వంటి సినిమాల్లో నటించి మెప్పించింది. ఆ తర్వాత కొన్ని రోజులకే బుల్లితెరకు శాశ్వతంగా బై బై చెప్పేసి ఇప్పుడు వెండితెరపైనే రాణిస్తోంది.



# చిత్రీకరణ తుది దశలో రణబాలి

19వ శతాబ్దంలో 1854 నుంచి 1878 మధ్య బ్రిటీష్ పాలనా కాలంలో జరిగిన యథార్థ సంఘటనల ఆధారంగా రూపొందుతున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'రణబాలి'. విజయ్ దేవరకొండ టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రంలో రష్మిక మందన్న కథానాయిక. రాహుల్ సంకృత్యాన్ దర్శకుడు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రం సెప్టెంబర్ 11న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నది. తాజాగా ఈ సినిమా వంద రోజుల షూటింగ్ పూర్తి చేసుకున్నది. ఈ విషయాన్ని ప్రకటన ద్వారా మేకర్స్ తెలియజేశారు. ఇటీవలే గండికోటలో వారంరోజులపాటు జరిగిన షెడ్యూల్‌లో విజయ్ దేవరకొండ, రష్మికలపై ఎమోషనల్ సీన్స్‌ని తీశారు. ఇప్పటిదాకా ఈ చిత్రానికి సంబంధించిన 90శాతం షూటింగ్ పూర్తయింది. ఔట్‌పుట్ సంతృప్తికరంగా వచ్చిందని, విజయ్ దేవరకొండ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన గ్లింప్స్‌లోని యాక్షన్ సీక్వెన్స్ సినీ ప్రియుల్ని బాగా ఆకట్టుకున్నాయని మేకర్స్ తెలిపారు. అర్నాల్డ్ వోస్లూ కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి రచన: ప్రమోద్ తమ్మినేని, సంగీతం: అజయ్‌అతుల్.

# సాయిదుర్గతేజ్ పార్వేట?



ప్రస్తుతం 'సంబరాల యేటిగట్టు' సినిమాతో బిజీగా ఉన్నారు మెగా హీరో సాయిదుర్గతేజ్. ఈ క్రమంలోనే తర్వాత చేయబోయే సినిమాకు కూడా రంగం సిద్ధం చేసుకుంటున్నారాయన. 'సేవ్ ద టైగర్స్' వెబ్‌సిరీస్ ఫేం తేజ కాకుమాను దర్శకత్వంలో ఆయన త్వరలో సినిమా చేయబోతున్నారు. ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రానికి 'పార్వేట' అనే టైటిల్‌ని ఖరారు చేసినట్టు విశ్వసనీయ సమాచారం. నృసింహక్షేత్రాల్లో పార్వేట అనేది ప్రతీ ఏటా జరిగే ఉత్సవం. ఈ ఉత్సవానికి చారిత్రక, సాంస్కృతిక నేపథ్యం ఉంది. అలాంటి పేరును ఈ సినిమాకు పెట్టడం ఆసక్తికరంగా మారింది. అటవీ నేపథ్యంలో సాగే ఈ కథలో విజువల్ ఎఫెక్ట్స్‌కు పెద్ద పీట వేయనున్నట్టు తెలిసింది. అక్టోబర్ నుంచి సెట్స్‌కి వెళ్లనున్న ఈ చిత్రంలో నటించే కథానాయిక, ఇతర నటీనటుల వివరాలు తెలియాల్సివుంది. ఏకే ఎంటర్‌టైన్మెంట్స్ పతాకంపై అనిల్ సుంకర ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



# గట్టి కౌంటర్ ఇచ్చిన నటి ఆషికా..

సౌత్ ఇండియన్ కమర్షియల్ సినిమాలలో, ముఖ్యంగా టాలీవుడ్ స్టార్ హీరోల చిత్రాలలో హీరోయిన్ల పాత్రల నిడివి, వారి ఎంపికలపై వచ్చే విమర్శలకు ప్రముఖ నటి ఆషికా రంగనాథ్ గట్టి కౌంటర్ ఇచ్చారు. రామ్ చరణ్, ఎన్టీఆర్ వంటి టాప్ స్టార్స్ సరసన కేవలం భారీ రెమ్యునరేషన్, క్రేజ్ కోసమే హీరోయిన్లు నటిస్తున్నారని, నటనకు స్కోప్ లేని పాత్రలను గుడ్డిగా ఒప్పుకుంటున్నారని విమర్శకులు చేసే ఆరోపణలను ఆమె తీవ్రంగా తిప్పికొట్టారు. చాలా మంది హీరోయిన్లకు ఇలాంటి భారీ పాన్‌ఇండియా సినిమాల్లో నటించడం అనేది కేవలం నటనకు సంబంధించిన ఎంపిక మాత్రమే కాదని, తమ కెరీర్‌ను మార్కెట్‌లో నిలబెట్టుకోవడానికి చేసే ఒక వ్యూహాత్మక నిర్ణయమని స్పష్టం చేశారు. సాధారణంగా పెద్ద కమర్షియల్ చిత్రాలలో హీరోయిన్ పాత్రలు కేవలం యాక్షన్ సీక్వెన్స్‌ల మధ్యలో వచ్చే గ్లామరస్ విరామాలు లాంటివని, హీరోయిన్ స్వంత ఇమేజ్ కంటే హీరో ఎలివేషన్‌ను పెంచేలాగే ఆ పాత్రలను చాలా జాగ్రత్తగా డిజైన్ చేస్తారని అభిప్రాయపడ్డారు. అందుకే నటీమణులపై అనవసర నిందలు వేయడం ఆపి, ఇప్పటికీ ఇలాంటి గ్లామర్ పాత్రలనే ప్రేక్షకులు ఇష్టపడతారని నమ్ముతున్న మేకర్స్‌ను, ఈ పాతకాలపు వ్యవస్థను ప్రశ్నించాలని డిమాండ్ చేశారు. నటీనటులు ఎప్పుడైనా తమకు వచ్చే అవకాశాల పరిధిలోనే బెస్ట్ ఇవ్వడానికి ప్రయత్నిస్తారని, పెద్ద ప్రాజెక్ట్‌లలో భాగమవడం ద్వారా దేశవ్యాప్తంగా ఎక్కువ మంది ప్రేక్షకులకు చేరువవ్వాలని ప్రతి ఒక్కరూ ఆశిస్తారని తెలిపారు. ఒక సినిమాలో హీరోయిన్ పాత్ర సరిగ్గా రాయబడకపోతే ఆ తప్పు రచయితలు, దర్శకులదే కానీ.. ఆ పాత్రల్లో నటించిన మహిళలది కాదని ఆషికా రంగనాథ్ చెప్పుకోచ్చారు.

# ఆ 30 నిముషాలు అదిరిపోతుంది



సూపర్ స్టార్ మహేష్ బాబు నటిస్తున్న లేటెస్ట్ పాన్ ఇండియా మూవీ వారణాసి. దర్శకధీరుడు రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా కోసం మహేష్ బాబు అభిమానులంతా ఈగర్ గా ఎదురు చూస్తున్నారు. గుంటూరు కారం లాంటి ఫ్లాప్ తర్వాత మహేష్ బాబు చేస్తున్న సినిమా కావడం, అలాగే అపజయాలు ఎరుగని దర్శకుడు రాజమౌళి తెరకెక్కిస్తున్న సినిమా కావడంతో వారణాసి సినిమా పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన పోస్టర్స్, టైటిల్ టీజర్ సినిమా పై అంచనాలను భారీగా పెంచేశాయి. అంతేకాకుండా ఈ సినిమాను పాన్ వరల్డ్ రేంజ్ లో రూపొందిస్తున్నారు రాజమౌళి. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. అయితే ఈ సినిమా కథ ఏంటి, రాజమౌళి ఈ సారి ఎలాంటి కథతో ప్రేక్షకులను మెప్పించనున్నాడని ఆడియన్స్ అందరూ ఎదురుచూస్తున్నారు. తాజాగా రాజమౌళి తండ్రి, కథ రచయిత విజయేంద్రప్రసాద్ వారణాసి సినిమా స్టోరీ పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గతంలో ఓ ఈవెంట్ లో మాట్లాడుతూ వారణాసిలో ఒక 30 మినిట్స్ సీక్వెన్స్ ఇండియాను షేక్ చేస్తుందని అన్నారు. కాగా ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న విజయేంద్రప్రసాద్ కు వారణాసిలో 30నిమిషాల సీన్ కి సంబందించిన ప్రశ్న ఎదురైంది. దీని గురించి ఆయన మాట్లాడుతూ.. ఆ సీక్వెన్స్ శ్రీరాముడికి, కుంభకర్ణుడికి మధ్య జరిగే యుద్ధం.. మీకు ట్రైలర్ లో చూపించారుగా.. రాముడు వనరుల మీద నిలబడి కుంభకర్ణుడితో యుద్ధం చేస్తున్నట్టు ఉంటుంది. అందులో హనుమంతుడితోకపై రథం కూడా కనిపించించిందిగా.. అదే స్పెల్ బౌండ్ అని విజయంద్రప్రసాద్ అన్నారు. ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. అలాగే వారణాసి సినిమాలో మహేష్ బాబు రెండు విభిన్న పాత్రల్లో కనిపిస్తాడని తెలుస్తుంది. రుద్ర పాత్రతోపాటు శ్రీరాముడిగానూ కనిపించనున్నాడని అంటున్నారు.ఇక వారణాసిలో మందాకినిగా గ్లోబల్ బ్యూటీ ప్రియాంకా చోప్రా జోనాస్ అలాగే కుంభ అనే నెగెటివ్ రోల్‌లో పృధ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 7న వారణాసి సినిమాను విడుదల చేయాలనీ సన్నాహాలు చేస్తున్నారు మూవీ టీమ్.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at **Sri Muktheswara Publications**, Plot No. 31, Mallikarjuna Nagar Colony, Sagar Ring Road, Bairamal Guda, Hyderabad-500079, Dist. Rangareddy, Telangana. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889**. **PRGI No: TGTEL/25/A0314**. email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**